అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 14 జూన్ 2026 పేజీలు : 04

# పారిశ్రామిక ప్రాంతం..పారిశుద్ధ్యం అధ్వానం







ఉప్పరవీధి ప్రారంభంలో వర్షపునీటి దుస్థితి, కొత్త కొట్టాల్లోని వీధుల దుస్థితి

- దశాబ్ధాలుగా పారుతోంది..కన్నీరే..!
- సమస్య తీరనంటోంది.. నీరు కదలనంటోంది.!

బోయవీధికి, ఉప్పర వీధికి మధ్యలో కదలని వర్షపునీరు

**యాడికి(తాడిపత్రి), జూన్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రం కన్నా పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాయలచెరువులో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. 8,400 మంది జనాభా, 5,460 మంది ఓటర్లున్న రాయలచెరువులో ఏటా పన్నుల రూపంలో రూ.10 లక్షలు ప్రజలు చెల్లిస్తున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో సీసీ రోడ్లు వేసి బిల్లులు కొల్లగొట్టే విషయంలో ఉన్న శ్రద్ధ ఆ వీధుల్లోని కనీసం వర్షపునీటిని బయటకు పంపే పనుల మీద పాలకులకు లేకపోవడంతోనే జనం విలవిలలాడిపోతున్నారు. వర్షం వచ్చిందంటే చాలు పలు కాలనీల ప్రజలు వణికిపోతున్నారు. రాయలచెరువులోని జాతీయ రహదారి, నగరూరు రహదారి నిర్మాణాల సమయంలో పాలకులు, అధికారులు ప్రణాళికా లోపంతోనూ, ఒక సామాజిక వర్గంపై ఉన్న కక్షపూరిత బుద్ధిని ప్రదర్శించడంతోనూ గ్రామస్థుల పూర్వపు ఇళ్లన్నీ లోతట్టు ప్రాంతంలోకి దిగిపోయాయి.మరోసారి డ్రైనేజీ నిర్మాణం అంటూ ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేని పనులకు రూ.లక్షలు ఖర్చుచేసినా వీధుల రాతలు మారలేదు. వర్షం వస్తే చాలు వీధుల్లో ఎక్కడి నీరు అక్కడే ఆగిపోయి రోజుల తరబడి దోమల దండయాత్రకు వేదికలుగా మారుతున్నాయి. గ్రామంలో ప్రధానంగా బోయవీధి, ఉప్పరవీధి, కొత్త కొట్టాలు, మసీదు వీధి, బీడీల గేరి, కిడ్స్ ప్యారడైజ్ వీధి, శివాలయం వీధుల పరిస్థితి చాలా దయనీయంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు చేపట్టే తాత్కాలిక చర్యలు గ్రామస్థులకు ఏ మాత్రం ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఇలాంటి వీదుల్లో వర్షాకాలంలో ప్రజలు రాకపోకలు సాగించాలంటే నరకయాతన పడాల్సి వస్తోంది. ఇలాంటి సందర్భాల్లో అధికారులు, పాలకులపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేయడం మినహా దశాబ్ధాలుగా తీరని తమ సమస్యను పరిష్కరించేలా వారిపై ఒత్తిడి తేవడంలో నిస్సహాయులుగా మారిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న భవనాల కారణంగా వర్షపునీరు జాతీయ రహదారికి ఇరువైపులా నిలిచిపోవడంతోనూ, భారీ వాహనాల రద్దీ కారణంగా పాదచారులు, ద్విచక్రవాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సి వస్తోంది. పంచాయతీ అధికారులు ఇష్టారీతిన అనుమతులు ఇవ్వడం, అక్రమ నిర్మాణాలపై చోద్యం చూస్తుండటం, వీధుల్లో వర్షపునీటి ప్రవాహానికి మార్గం సుగమం చేయడంలో విఫలమవడం వంటి లోపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. గ్రామంలో ఇలాంటి దుస్థితి ఒకవైపు, గ్రామానికి ఇరువైపులా జాతీయ రహదారిపై నిర్లక్ష్యంగా పారేస్తున్న కోళ్ల వ్యర్థాల దుర్వాసన మరోవైపు అధ్వాన పారిశుద్ధ్యానికి నిలువుటద్దాలుగా నిలుస్తున్నాయి. పంచాయతీ ఉన్నతాధికారులు చిత్తశుద్ధితో తమ గ్రామ సమస్యలపై దృష్టిసారించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మహిళలు, బాలికల భద్రతే లక్ష్యం




ర్యాలీ లో పాల్గొన్న ఎస్పీ సతీష్ బాబు, మాజీ మంత్రి పల్లె

- ఆపరేషన్ దండయాన కార్యక్రమంలో ఎస్పీ సతీష్ బాబు
- మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓబుళదేవరచెరువు, జూన్ 13, ప్రభాతవార్త**

మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ "ఆపరేషన్ దండయాన" కార్యక్రమం చేపట్టిందని జి ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిగతా 3లో...

# సబ్సిడీ వేరుశనగ పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

**రామగిరి, జూన్ 13 ప్రభాతవార్త**

రైతులకు అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలోని మిగతా 3లో...



విత్తన వేరుశనగను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో

# టిడిపి కార్యకర్తల్లో స్తబ్దత



అంబికా లక్ష్మినారాయణ



పయ్యావుల కేశవ్



సత్యకుమార్ యాదవ్



సవిత



బి.కె.పార్థసారథి

- ❖ ఎమ్మెల్యేలు చెప్పిందే వేదంలా నడుస్తోంది
- ❖ ఎంపీలను అసెంబ్లీ నియోజకవర్గాలలోకి అడుగుపెట్టనివ్వని పలువురు ఎమ్మెల్యేలు
- ❖ కొందరు ప్రజా ప్రతినిధులు టూరిస్టులుగా జిల్లాకు రాక
- ❖ ముగిసిన కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో కొందరి నేతల తీరు ఇదండీ

**అనంతపురం, జూన్ 13, (ప్రభాతవార్త బ్యూరో)**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో స్తబ్దత నెలకొంది. రాష్ట్రంలో పూటను ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన తమను సరిగా పట్టించుకోవడంలేదని, పార్టీకి చేసిన సేవలకు చూడటం లేదని, పార్టీ కోసం పనిచేయకపోయినా తమ అడుగులకు మడుగులెత్తిన వారికి పలువురు ఎమ్మెల్యేలు పదవులు ఇప్పించుకుంటున్నారని పార్టీలో క్రియాశీలక కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఎమ్మెల్యేలు తాము సొంతంగా లబ్ధి పొందేందుకు పలు ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకుంటూ ముందుకు అడుగులు చేస్తున్నారని,, ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు ఏమి దక్కరాదు అన్నీ మాకే కావాలి అనే ధోరణితో ముందుకెళ్తున్నారని ఆరోపణలు కొందరిపై ఉన్నాయి. పార్టీ అధిష్టాన వర్గం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉంటే మా పరిస్థితి ఏమిటి అని పలువురు పార్టీ క్రియాశీలక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జూన్ 12వ తేదీకి రెండేళ్లయింది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కలిసి ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి కార్యకర్తల పరిస్థితి, నేతల తీరు క్లుప్తంగా మీ ముందుకు తెస్తున్నాం..ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసనసభ స్థానాలు, రెండు లోక్సభ స్థానాలు ఉన్నాయి. గత శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో ఒక సునామీ లా ఎన్నికల ఫలితాలు రావడంతో కూటమి అభ్యర్థులందరూ గెలిచారు. కూటమి ప్రభుత్వంలో మూడు మంత్రి పదవులు కూడా ఉమ్మడి అనంతపురం జిల్లాకు దక్కాయి . ఒకరు బిజెపి తరఫున , ఇద్దరికీ టీడీపీ తరఫున మంత్రి పదవులు దక్కాయి. మంత్రులు, ఇద్దరు ఎంపీలు, ఇతర ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు పలు నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్య కుమార్ యాదవ్ లు ఎక్కువగా వారి నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారని అభిప్రాయం ఉంది. వారు ప్రాతిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో తిరుగుతున్నారు తప్ప జిల్లా స్థాయిలో తగిన రీతిలో స్పందించడం లేదని అభిప్రాయం ఉంది. ఒక ప్రజా ప్రతినిధి టూరిస్ట్ తరహాలో తమ నియోజకవర్గానికి అప్పుడప్పుడు వస్తున్నారని, ఎక్కువగా రాజధాని లోనే ఉంటున్నారని , మా సమస్యలు ఎవరితో చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేసే కార్యకర్తలు ఉన్నారు. ఇదేవిధంగా ఉమ్మడి అనంతరం జిల్లాలో అని నియోజకవర్గాల్లో మంత్రులు పర్యటించి కార్యకర్తల సమస్యలను తెలుసుకోవడం, బర్నింగ్ సమస్యలు తెలుసుకోవడం , అధికారులతో సమీక్షించడం లాంటివి ఎక్కువగా చేయకపోవడానికి కారణం ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మంత్రులను ఆహ్వానించక పోవడమే కారణమా? మంత్రులు స్పందించడం లేదా అన్నది జిల్లా నేతలకే ఎరుక. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఇద్దరు ఎంపీలు అంబికా లక్ష్మీ నారాయణ, బి. కే. పార్థసారథి లను పలువురు ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో చిన్నపాటి జోక్యం కూడా చేసుకోనివ్వలేదని పార్టీ కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొంది. ఎంపీలను కూడా అసెంబ్లీ నియోజకవర్గానికి పలువురు ఎమ్మెల్యేలు అడుగుపెట్టనివ్వడం లేదని, ముఖ్యమైన కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య గ్యాప్ కూడా కొనసాగుతుడంతో కిందిస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు అడకత్తర లో పోక చెక్కలాగా నలిగిపోతున్నారు. ఉదాహరణకు ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేటెడ్ పదవిలో ఉన్న ఒకరు దాదాపు 70 లక్షల రూపాయల ఎంపీ ల్యాండ్స్ నిధులను తెచ్చుకుంటే నా అనుమతి లోక్ సభ సభ్యులతో ఎలా తెచ్చుకున్నారని ఎమ్మెల్యే ఒకరు ఆగ్రహం వ్యక్తం చేసి నిధులను అడ్డుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.నామినేటెడ్ పదవికోసం ఆ ఎమ్మెల్యే డబ్బులు కూడా తీసుకున్నట్లు బలంగా ఆరోపణలు ఉన్నాయి. మరో నియోజక వర్గంలో ఒక మండల స్థాయి నాయకుడు పార్టీ ఆవిర్భావం నుంచి చేసిన సేవలకు గుర్తింపుగా పార్టీ అధిష్టానవర్గం ఒక ముఖ్యమైన నామినేటెడ్ పదవిని ఇస్తూ ఆర్డర్ ఇస్తే సంబంధిత నియోజకవర్గం ఎమ్మెల్యే రద్దు చేయించి మరో తన వర్గీయులకు ఇప్పించారు అని ప్రచారం కూడా పార్టీ కార్యకర్తల్లో ఉంది. ఈ విధంగా పలువురు ఎమ్మెల్యేలు గతంలో పార్టీ కోసం పనిచేయినప్పటికీ తమ అనంగు అనుచరులకు పదవులు ఇప్పించిన సంఘటనలు ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టనష్టాలను ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు దక్కడం లేదని పలు నియోజకవర్గాల్లో కార్యకర్తలు చెబుతున్నారు. మూడు, నాలుగు నియోజకవర్గాల్లో కొందరు ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ కార్యకర్త లు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నప్పుడు వారి ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించే వారు ఉన్నారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా పార్టీ అధిష్టాన వర్గానికి ప్రతిపాదనలు పంపి పదవులు ఇప్పించిన వారు ఉన్నారు. అయితే మెజార్టీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తమను పట్టించుకోవడంలేదని , తమకు గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ కార్యకర్తలు స్తబ్దత గా ఉన్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మిగతా నియోజకవర్గాల్లో ఒక విధంగా ఉంటే అనంతపురం అర్బన్, గుంతకల్లు శాసనసభ స్థానాల్లో పార్టీలో క్రియాశీలకంగా ఉన్న కార్యకర్తల పరిస్థితి ధైర్యంగా ఉంది. ఈ రెండు శాసనస్థానాల్లో గత ఎన్నికల వరకు పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసిన పలువురు క్లస్టర్ ఇన్చార్జిలను తొలగించి కొత్తవారికి అవకాశం ఇచ్చారని? పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తాము ఎంతో శ్రమించినా తమ నోట్లో మట్టి కొట్టారని, తమకు ఎలాంటి పదవులు ఇవ్వలేదని పలువురు టిడిపి కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో కూడా టిడిపి కార్యకర్తలలో స్తబ్దత నెలకొంది. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల వన్ మ్యాన్ షో నడుస్తోంది. వాళ్ళు చెప్పిందే విధంగా జరుగుతుంది. తమ బంధువులకు, తమ అనంక అనుచరులకు ఆర్థికంగా లబ్ధి చేకూరే పనులు చేస్తున్నారని, పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తల గురించి తగు రీతిలో స్పందించడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన నేపథ్యంలో పార్టీ కోసం నిజాయితీతో పని చేసిన కార్యకర్తలను, ద్వితీయ శ్రేణి నాయకులకు టైం రీతిలో గుర్తింపు చే విధంగా యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, టిడిపి జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నాయుడు తగు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి కార్యకర్తలు ఆశిస్తున్నారు.

# వర్షంతో రైతుల్లో చిగురిస్తున్న ఆశలు



- పలు మండలాల్లో వర్షాలు రాక
- తుంగభద్ర రిజర్వాయర్ ఎగువ భాగంలో వర్షాలు నిల్..!
- ఎలినినో ప్రభావంతో రైతుల్లో కొనసాగుతున్న ఆందోళన

**అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో**

ఈ ఏడాది ఎలినినో సూపర్ ఎలినినోగా మారి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, తద్వారా రుతు పవనాలకు ఆటంకాలు ఏర్పడుతాయని, తద్వారా వర్షాలు తగ్గే అవకాశం ఉందని శాస్త్ర వేత్తలు అభిప్రాయ పడుతున్న నేపథ్యంలో రైతుల్లో ఎక్కడో తెలియని ఆందోళన నెలకొంది. ఎక్కువ పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే ఫలితం ఉంటుందా లేదా అనే సందిగ్ధ పరిస్థితి వెనుకబడిన అనంతపురం జిల్లాలో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితుల్లో రెండు రోజులుగా ఆకాశం మేఘామృతం కావడం, అడపాదడపా వర్షాలు వస్తుండటం, కొన్ని మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ ఏడాది కూడా వర్షాలు వస్తాయన్న ఆశతో ఎక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేసేందుకు, సేద్యం పనులు చేసుకునేందుకు రైతులు సిద్దం అవుతున్నారు. ప్రభుత్వం సబ్సిడి విత్తన వేరుశనగ విత్తనాలను కూడా పంపిణీకి సిద్దం కావడంతో రైతుల్లో ఉత్సాహం వస్తోంది. శుక్రవారం ఉమ్మడి రాత్రి అనంతపురం జిల్లాలో వివిధ మండలాల్లో వర్షాలు పడ్డాయి. వర్షాలు పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పామిడిలో 84.6, పెద్దవడుగూరు 44.8, యాడికిలో 44.2, పెద్దపప్పూరులో 40.4, బొమ్మనహాళ్లో 40.2, అనంతపురం రూరల్లో 36, అనంతపురం అర్బన్లో 30.2, కుందుర్పిలో 28.2, బుక్కపట్నంలో 27.00, కణేకల్లు, కళ్యాణదుర్గంలో 21 చొప్పున, శింగనమలలో 20.8 మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా మడకశిరలో 74.6, రొళ్లలో 57.4, రొద్దంలో 53.6, 53.2 లేపాక్షి, సోమందేపల్లిలో 52.2, చిలమత్తూరులో 43.6, హిందూపురంలో 42.6, పరిగిలో 36.4, నల్లమాడలో 32, గుడిబండలో 31.2, పెనుకొండలో 19.6 మి.మీ వర్షం కురిసింది. ఇదే విధంగా మరో వారం రోజులు అన్ని మంవడలాల్లో వర్షాలు పడాలని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. తాడిపత్రి, గుత్తి, వజ్రకరూరు, యల్లనూరు, యాడికి, కళ్యాణదుర్గం, శింగనమల, గార్లదిన్నె, రాప్తాడు, రాయదుర్గం, నార్పల, గుంతకల్లు లాంటి మండలాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి అనుకున్న స్థాయిలో వర్షాలు పడలేదని తెలుస్తోంది.

**ఒట్టి కుండలా తుంగభద్ర రిజర్వాయర్ :**

ఆంధ్ర-కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతమైన అగుంబే, తీర్థహల్లి తదితర ప్రాంతాల్లో ఈ సమయంలో భారీ వర్షాలు పడేవి. కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో విస్తారంగా భారీ వర్షాలు వస్తే తుంగభద్ర జలాశయంలోకి తుంగ, భద్ర నదుల నుంచి భారీగా నీరు వచ్చేది. అయితే ప్రస్తుతం ఎలినినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడంతో తుంగభద్ర జలాశయం ఒట్టి కుండలా ఉంది. తుంగభద్ర జలాశయంలో కేవలం 10 టీఎంసీల లోపే నీరు ఉంది. మంచి పథకాల కోసం ఆ నీటిని నిల్వ ఉంచినట్లు కనిపిస్తోంది. గత ఏడాది తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకు పోవడంతో కేవలం 68 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేయగలిగారు. ఆ నీటినే ఆంధ్ర-కర్ణాటక రైతులకు విడుదల చేశారు. కానీ ఈ ఏడాది సరికొత్తగా తుంగభద్ర రిజర్వాయర్కు సంబంధించి గేటుతోపాటు అన్నింటినీ కొత్తగేట్లు బిగించారు. ఏపిలోని కూటమి ప్రభుత్వం కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో తుంగభద్ర బోర్డు 33 క్రస్ట్ గేట్లను విజయవంతంగా మార్చడంలో సక్సెస్ అయ్యింది. ఈ సీజన్లో తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతంలో వర్షాలు పడితే డ్యాం పూర్తి సామర్థ్యం 105.78 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో జలాశయం పై భాగంలో వర్షాలు వస్తే ఎక్కువ సామర్థ్యంతో నీటిని నిల్వ చేసేందుకు అవకాశం ఉన్నందున అనంతపురం, కర్నూలు జిల్లాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆశిస్తున్నారు. ఎలినినో ప్రభావం రుతు పవనాలపైన ఏ మేరకు ఉంటుందో వేచి చూడాల్సిందే. గత ఏడాది తుంగభద్ర రిజర్వాయర్లోకి ఇదే రోజుకు 25.589 టీఎంసీల నీరు ఉంటే, ఈ ఏడాది ఇదే రోజుకు 9.90 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాది ఇదే రోజు టిబి డ్యాంలోకి 8,269 క్యూ సెక్కుల నీరు వస్తుంటే, ఈ ఏడాది ఇదే రోజు సగటున 157 క్యూసెక్కుల నీరు వస్తోంది. తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతం తీర్థహల్లి, అగుంబే ప్రాంతాల్లో త్వరలో భారీ వర్షాలు వస్తాయని ఆశిద్దాం.



## ఆయుర్వేద వైద్యం

# అందుబాటులోకి వచ్చేనా..?!

- ఇటీవలే పూర్తి అయిన నూతన ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణం
- వైద్యులులేక దాదాపు మూడేళ్లుగా మూతబడిన ఆయుర్వేద వైద్యశాల
- రెగ్యూలర్ వైద్యాధికారి, సిబ్బందిని నియమించాలంటున్న ప్రజలు



పట్టణంలోని చిన్న ఆంజినేయస్వామి ఆలయంవద్ద నూతనంగా నిర్వహించిన ఆయుర్వేద ఆసుపత్రి

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త**

అయుర్వేద వైద్యాన్ని మళ్లీ అందుబాటులోకి ఎప్పుడు తీసుకొస్తారని ఉరవకొండ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలోని చిన్న ఆంజినేయస్వామి ఆలయంవద్ద గల పదుల సంవత్సరాలుగా పూర్తిగా శిథిలమైపోయిన ఆయుర్వేద ఆసుపత్రి భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణం ఇటీవల పూర్తి అయింది కాబట్టి ఆలస్యం చేయకుండా వైద్యశాలను పునః ప్రారంభించాలని కోరుతున్నారు. కాగా స్థానిక 50 పడకల ప్రభుత్వాసుపత్రి ఆవరణంలోగల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల దాదాపు మూడేళ్లుగా మూతబడిపోగా ప్రజలు ఆయుర్వేద వైద్యానికి దూరమైన విషయం తెలిసిందే. ఇక్కడ సీనియర్ వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ ఎస్.యండి.షఫీ 2023 సెప్టెంబర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన ప్రమాదానికి గురైన రోజు నుండే మూతబడిన ఆయుర్వేద వైద్యశాల నేటి వరకు కూడా తెరుచుకోలేదు. ఆయుష్శాఖ ఇప్పటి వరకు ఆయన స్థానంలో మరొక మిగతా 3లో...

# జూలై 1న అనంతపురంకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక.!



**అనంతపురం జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నట్లు తెలియవచ్చింది. జూలై 1న జంతులూరు గ్రామంలో జ్ఞానసీమ ప్రాంగణంలో ఘనంగా స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతివిశ్వవిద్యాలయ విజిటర్ హోదాలో విచ్చేయనున్నట్లు సమాచారం. 2020 నుంచి 2026 బ్యాచ్లకు చెందిన 1,200 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు, 61 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పతకాల ప్రదానంచేయనున్నట్లు సమాచారం.

# బ్రహ్మసముద్రం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎంపికైన కమిటి

బ్రహ్మసముద్రం 13 జూన్ ప్రభాతవార్త

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం విజయవంతంగా సాగుతున్నాయి. అందులో భాగంగానే శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నాయకులను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేనుగ ఓబులేసు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎంఆర్పిఎస్ నాయకులను సన్మానించారు. మండల గౌరవ అధ్యక్షులు శివలింగప్ప అధ్యక్షులు మల్లికార్జున ఉపాధ్యక్షులు గిరీష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేన్న మల్లప్ప కోశాధికారి రవీంద్ర సోషల్ మీడియా అధ్యక్షులు మైలారప్ప మండల అధికారి ప్రతినిధి వెంకటేశులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు సాకే చంద్ర గౌరవ అధ్యక్షులు రవీంద్ర దాబా రమేష్ యువసేన కుర్లగుండ వన్నూరు స్వామి కోశాధికారి దుర్గప్ప దాసంపల్లి రవి నారాయణ కళ్యాణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి గురుకులాలు, హాస్టళ్లలో దోమల నివారణ చర్యలు

లేపాక్షి, జూన్ 13 ప్రభాతవార్త



ద్రావణం పిచికారి చేస్తున్న దృశ్యం

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో గత రెండు రోజులుగా దోమల నివారణ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వైద్యాధికారుల సూచనల మేరకు హిందూపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి శివన్న ఆధ్వర్యంలో ద్రావణం పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక కేజీబీవీ, నవోదయ విద్యాలయం, ఎంజేపీఏపీ రెసిడెన్షియల్ స్కూల్, బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల (బాలురు, బాలికలు), నాయనపల్లి సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో దోమల నిర్మూలనకు "ఆల్ఫా సైపర్‌మెత్రిన్" (ఏసిఎం 5 శాతం) ద్రావణాన్ని పిచికారీ చేయించారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గోవిందరాజులు, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై సమగ్ర అవగాహన అవసరం : ఎస్ఐ నాగ మధు

కనేకల్లు జూన్ 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్సై నాగ మధు

మహిళలు చిన్నారుల భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని కనేకల్ ఎస్సై నాగ మధు ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం కణేకల్ మండలం జక్కులవడికి గ్రామంలో నిర్వహించారు. ముందుగా గ్రామం మొత్తం ఫుట్ పెట్రోలింగ్‌చేసి గ్రామంమొత్తం కలియతిరిగి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ ఎస్సై నాగ మధు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో మహిళల సమస్యల పరిష్కారం కోసం రూపొందించి అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ సేవలు... శక్తి యాప్ టీమ్ సేవలు మరియు మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి తెలియజేశారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసానిచ్చారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా...గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జరుగబోయే మొహర్రం పండుగను గ్రామస్తులు అందరూ కుల మతాలకు అతీతంగా ఐక్యమతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించామన్నారు. గ్రామములో శాంతియుత వాతావరణం దెబ్బ తీయాలని ఎవరైనా ప్రయత్నాలు చేస్తే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు కార్యక్రమములో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ కణేకల్ ఎస్.ఐ నాగమధు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# లేపాక్షిలో జెసి పర్యటన

- బిఎల్ఓలు, బిఎల్ఏలతో సమావేశం



బిఎల్ఓలు, బిఎల్ఏలతో సమావేశమైన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

లేపాక్షి, జూన్ 13 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శనివారం లేపాక్షి మండలంలో పర్యటించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు), వివిధ రాజకీయ పార్టీల బూత్ కన్వీనర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "ఎస్ఐఆర్" కార్యక్రమం అమలు తీరుపై జెసి సుదీర్ఘంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో కార్యక్రమ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. విధుల్లో పాటించాల్సిన పలు సూచనలను అధికారులకు వివరించారు. ఈ ప్రక్రియపై బూత్ కన్వీనర్ల నుంచి వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ, వారి నుంచి పలు సూచనలను స్వీకరించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బిఎల్ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ జయప్ప, మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, మండల వైస్ ఎంపిపి ఆంజనరెడ్డి, మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ళుగా...మా పల్లెకు దారేది

- మంత్రి సవితమ్మకు మొరపెట్టుకున్న...గంగాదేవిపల్లి గ్రామ ప్రజలు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

గోరంట్ల, జూన్ 13 ప్రభాతవార్త

గోరంట్ల మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మా గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే సరైన దారి లేక ప్రయాణం నరకయాతనంగా మారిందని గంగాదేవిపల్లి గ్రామ ప్రజలు మంత్రి సవితమ్మకు మొరపెట్టుకున్నారు. గ్రామానికి చెందిన పలువురు శనివారం పెనుకొండలోని మంత్రి కార్యాలయంలో మంత్రి సవితమ్మను కలసి వినతిపత్రాన్ని అందచేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూదిలి పంచాయతీ పరిధిలోని గంగాదేవిపల్లి నుంచి సింగిరెడ్డిపల్లి వరకు ఐదు కిలోమీటర్ల మేర రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదని గత 20 ఏళ్లుగా అలాగే ఉందని ఈ రోడ్డు ద్వారా మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రయాణం ప్రమాదకరంగా మారుతోందని, 108 వాహనాలు సైతం సకాలంలో గ్రామానికి రాలేకపోతున్నాయని, 2014 నుంచి 2019 వరకు ఈ రహదారి ఏర్పాటుకు పనులు ప్రారంభించారని అయితే అంతలోనే ఆగిపోయాయని గ్రామస్తులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో నంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

- శని త్రయోదశి సందర్భంగా ఆలయానికి పెరిగిన భక్తులు

ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త



ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల లక్ష్మి వెంకటేశ్వరస్వామి సహిత పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం జేష్ఠ శని త్రయోదశి సందర్భంగా శనివారం విశేష పూజలు కొనసాగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సాయిక్రిష్ణ ప్రాతః కాలంలో లక్ష్మి వెంకటేశ్వరస్వామి మూలవిరాట్‌లకు పంచామృత, విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకోగా ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందించింది. కాగా పంచముఖ ఆంజినేయస్వామి మూలవిరాట్‌కు విశేష పూజలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ప్రతాప్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో కళ్యాణమండపం నిర్మాణానికి కృషి చేద్దాం

నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు

అమరాపురం జూన్ 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న అనంతరాజు దృశ్యం

మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా జనాభా కలిగిన వక్కలిగా సమాజానికి చెందిన కళ్యాణమండపం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు పేర్కొన్నారు. అదేవిధంగా ఓబీసీ జాబితాలో వక్కలిగలను చేర్పించి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉద్యోగాలు పొందడానికి అవకాశం కలుగుతుందన్నారు. కళ్యాణ మండపం ఏర్పాటు చేయడానికి ఐదు లక్షలువిరాళం ప్రకటించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును మరియు లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన బిజెపి ఎమ్మెల్సీ చిదానంద గౌడ్ లను అనంతరాజు అభినందించారు. నిర్మలానంద స్వామీజీ ఆధ్వర్యంలో నాడ ప్రభు కెంపెగౌడ ఆశయాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలోనూ పిల్లలను బాగా చదివించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు



పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడికి సన్మానం దృశ్యం

అమరాపురం జూన్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహామూర్తి ల తనయుడు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పెట్రోల్ బంక్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎన్ఎం అభిమానులు భారీసన్మానాన్ని శివకుమార్ యాదవ్‌తోపాటు టిడిపి యువనాయకుడు కేఎన్ఎం సురేష్‌కుమార్‌యాదవ్‌కు శాలువా పూలమాలలతో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కేఎన్ఎం అభిమానుల సందడి మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ కుమార్ యాదవ్, వాదిరాజ్ గుప్తా, దాదు, జి ఎస్ రాజు, మంజునాథ్ యాదవ్, ఎంజారప్ప, లలిత్ కుమార్, మంజు, వీరలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలకు భవిష్యత్ కార్యాచరణ పై అవగాహన

రొళ్ల జూన్ 13 (ప్రభాత వార్త):



మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

సమాజంలో మంచి చదువు, ఆరోగ్యం ఎవరిదగ్గర పుష్కలంగా ఉంటుందో వారిభవిషత్ బంగారు భవిషత్ గా ఉంటుందని ఆర్డిటి ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు అన్నారు. శనివారం రొళ్ల ఆర్డిటి కార్యాలయంలో భర్తలను కోల్పోయి నబంటరి మహిళలకు భవిష్యత్ కార్యాచరణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ బాల ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. మీకుగాని మీపిల్లలు ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. ఆర్డిటి కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సదస్సులో రొళ్ల, అగలి రెండు మండలాల నుంచి ఒంటరి మహిళలు పాల్గొన్నారు. టీం లీడర్ ఓబులేష్ మాట్లాడుతూ.. ఆహార వస్తువులు అందజేస్తు భర్తను కోల్పోయిన బాధనుంచి బయట పడి, పిల్లల భవిషత్ నిర్మాణంపై ఆలోచించాలనీ సూచించారు. పిల్లల భవిష్యత్తు పై చదువులకు సహాయం చేయడానికి ఆర్డిటి సంస్థ ముందుంటుందనీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది హనుమంతరాయప్ప, నాగమణి, చలపతి, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు

రొళ్ల జూన్ 13 ( ప్రభాతవార్త):



వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మండలంలోని మేజర్ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో విద్యుత్ కాంతులు వెలుగుతున్నాయి. పంచాతీ నిధులతో గ్రామంలోని అన్ని విధులలో నూతన విద్యుత్తు దీపాలు ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ పేర్కొన్నారు. అలాగే గ్రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# కన్నుల పండువగా లక్ష్మినరసింహాస్వామి పల్లకీ ఉత్సవం

ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త



పెన్నహోబిళంలో జరిగిన లక్ష్మినరసింహాస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో లక్ష్మినరసింహాస్వామి ఆలయంలో స్వామి వారి పల్లకీ ఉత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం జేష్ట మాసం త్రయోదశి శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహాస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి చ మేళతాళాల నడుమ పల్లకీ ఉత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున క్షేత్రానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మినరసింహాస్వామి ఆలయంలో భక్తులకు ఉచిత దర్శన సౌకర్యం..!

-ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు -భక్తుల కోసం క్యూలైన్లు, తాగునీరు, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడి

ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో ఇదివరకు ఉన్న 10 రూపాయల టికెట్టు దర్శనాన్ని పూర్తిగా రద్దుచేసి భక్తులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచిత దర్శన సౌకర్యంను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు తెలిపారు. శనివారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడారు. లక్ష్మినరసింహాస్వామిను దర్శించుకోవడానికిగాను భక్తులు ఎక్కడెక్కడి నుంచో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని ఇక్కడి వస్తుంటారని అలాంటి వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వామివారి దర్శనం కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, తాగునీటి వసతి ఇతరత్రా ప్రాథమిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. భక్తులు క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకొని అనుగ్రహం పొందాలని వారు కోరారు.

# రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఆలూరు చిక్కన్న

కణేకల్, జూన్ 13 ప్రభాతవార్త



ఆలూరు చిక్కన్న

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాయదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి మెట్టు గోవిందరెడ్డి సూచనలతో కె. ఆలూరు చిక్కన్నను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కె. ఆలూరు చిక్కన్నకు అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని పేర్కొన్నారు. తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన కె. ఆలూరు చిక్కన్న, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల రాయదుర్గం నియోజకవర్గం సహా పలు ప్రాంతాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కె. ఆలూరు చిక్కన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు



ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ వద్ద గల సాయి అరామం ఫంక్షన్ హాల్ నందు గానగంధర్వుడు, పద్మశ్రీ, పద్మవిభూషణ్ డా. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం (ఎస్.పి.బి) జయంతి ( జూన్ 4) సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం "మ్యాజిక్ వాయిస్ ఆఫ్ ఎస్ పి బి " సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారతీయ చలనచిత్ర సంగీత ప్రపంచంలో ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వేలాది పాటలతో కోట్ల మంది హృదయాలను గెలుచుకున్న ఆయన గాత్రం అమరమని, ఇలాంటి సంగీత విభావరి కార్యక్రమాల ద్వారా ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడం అభినందనీయమన్నారు. డి.ఆర్.ఓ పాకాల కొండయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు డిఆర్ఓ పాకాల కొండయ్య, జెస్సి (విజయవాడ), రామచంద్రరావు, జి. సుధారాణి ఎస్.పి.బి ఆలపించిన అమర గీతాలను పాడి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ సంగీత రసఝరి విభావరి కార్యక్రమానికి జిల్లా అధికారులు, కళాకారులు, కళాభిమానులు, ఎస్.పి.బి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మడకశిరలో కుండపోత వర్షం

- 74.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు.. - వాగులో కొట్టుకుపోయిన అక్క మృతి...తమ్ముడు క్షేమం.







గీతమ్మ మృతదేహాన్ని బయటికి తీస్తున్న పోలీసులు , ప్రవాహంలో కొట్టుకుపోయిన బొలెరో వాహనంలో ని వారిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది , మృతి చెందిన గీతమ్మ ఫైల్ ఫోటో

మడకశిర టౌన్ జూన్13 ప్రభాతవార్త

మడకశిర ప్రాంతంలో విస్తారంగా శుక్రవారం రాత్రి వర్షాలు పడడంతో రైతులకు ఊరట లభించింది రాత్రి 8:20 నిమిషాల కు ప్రారంభమైన వర్షం 11 గంటల వరకు ఏక బిగిన కుండా పోత వర్షం కురియడంతో పలు చెరువులకు కుంటలకు నీరు రావడమే కాకుండా నీటి ప్రవాహంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మరో వాహనం కొట్టుకోపోని అందులోని ముగ్గురిని అగ్నిమాపక సిబ్బంది రక్షింక్షిన పరిస్థితి నెలకొంది. ఒకే రోజు కేవలం రెండు గంటల వ్యవధిలోనే 74.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో వాగులు ప్రవహించాయి చెరువులకు కొద్దిపాటి నీరు కూడా చేరడంతో రైతులు పశువుల కాపర్లు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అత్యధిక స్థాయిలో వర్షపాతం నమోదు అయినది. అమరాపురం 14.6 గుడిబండ 31.2 రొళ్ళ 57.4 అగళి 18.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది మడకశిర, వై బి .హళ్ళి చెరువులకు మీరు చేరాయి పలు గ్రామాల్లో చెక్ డ్యాములు కుంటలు నిండుకున్నాయి. తద్వారా పశువులకు నీటి కొరత పరిష్కారమైందని రైతులు హర్షంవ్యక్తం చేస్తున్నారు ఈవర్షం రాకతో ఖరీఫ్ సాగు మరింత ముమ్మరంగా జరిగే అవకాశాలు ఉంటాయి.

**వాగులో గల్లంతయిన గీతమ్మ:** మడకశిర పట్టణంలోని బేగార్లపల్లి సమీపంలో గల వాగులో అక్క, గీతమ్మ తమ్ముడు దివాకర్ కొట్టుకొని పోగా అందులో అక్క గీతమ్మ (40) మృతి చెందగా తమ్ముడు దివాకర్ సురక్షితంగా బయటపడ్డాడు.. బేగార్లపల్లి గ్రామానికి చెందిన దివాకర్, గీతమ్మలు ఇద్దరు కలిసి శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఆమెకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ద్విచక్ర వాహనంలో మడకశిరకు వచ్చి ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకొని రాత్రి 10 గంటల సమయంలో మరల ఇంటికి వెళుతుండగా గ్రామానికి సమీపంలో గల వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. అయితే ద్విచక్ర వాహనం నడుపుతున్న దివాకర్ కల్వర్టు పైన వస్తున్న వర్షం నీరు ఏం చేస్తుంది లేఅని ముందుకు వెళ్లాడు. అయితే వాగు మధ్యకు వెళ్లిన కొన్ని సెకన్లకే నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన దివాకర్ కొద్ది దూరం వెళ్ళిన తర్వాత సమీపంలో గల చెట్టు కొమ్మను పట్టుకొని మృత్యుఒడినుండి బయటపడి చెట్టుపైన దాక్కున్నాడు. వర్షం నిలిచిన తర్వాత వెంటనే గ్రామానికి నడుచుకునివెళ్లి జరిగిన ప్రమాదం గురించి కుటుంబ సభ్యులకు గ్రామంలోని అతని స్నేహితులకు తెలియజేశారు. అంతేకాక ఈ విషయాన్ని పోలీస్, అగ్నిమాపకశాఖ అధికారులకుసమాచారం ఇచ్చారు. ఇరువురు హుటాహుటిన రాత్రికిరాత్రే అగ్నిమాపక శాఖ అధికారి విజయకుమార్, సిబ్బంది అక్కడికి చేరుకొని కొట్టుకుపోయిన గీతమ్మ ఆచూకీ కోసం గాలింపు చేయగా వాగు నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో అచూకీ లభ్యం కాలేదు. . అయితే శనివారం ఉదయం మడకశిర నుండి అమరాపురంకువెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి(కల్వర్టులో)కింద చెత్తాచెదారం కొట్టుకుని రావడం తోపాటు అందులోనే గీతమ్మ కొట్టుకొని వచ్చి అక్కడఆగిపోయింది. అధికారులకు అనుమానం వచ్చి కల్వర్టు కింద రంధ్రంలో పేరుకొని పోయిన చెత్తను తొలగిస్తుండగా మృతదేహం కనిపించింది. దాదాపు నాలుగువందల మీటర్ల దూరం వరకు గీతమ్మ కొట్టుకొని వచ్చి ఇసుక దిబ్బలో సగం పూడిపోయి ఉందిఅగ్నిమాపక శాఖ సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేసి ఆమె మృతదేహం ను కనుగొన్నారు. గీతమ్మ గత కొన్ని సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం కొరటిగెరే తాలూకా బెండని గ్రామానికి ఇచ్చి వివాహం చేసిన చాలా సంవత్సరాల తర్వాత స్వగ్రామానికి గత మూడు రోజుల క్రితం రావడం జరిగిందని తెలిసింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. వాగులో కొట్టుకొని పోయి మృతి చెందిన గీతమ్మ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, ఇతర రాజకీయ పార్టీ నాయకుల సైతం ఆ ప్రాంతానికి చేరుకుని ఘటన గురించి బాధితులతో అడిగి తెలుసుకుని ఓదార్చారు. గీతమ్మ మృతదేహం కోసం గాలింపు చేపట్టి మృతదేహాన్ని గుర్తించడానికి శ్రమించిన అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు అదే వాగులో యాదవ కళ్యాణమండపం సమీపంలో బొలెరో వాహనం కూడా ప్రవాహ వేగం లో కొట్టుకుపోయింది ఇందులో ముగ్గురిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు

03ATP13.qxd:03ATP13.qxd 14/06/26 10:51 PM Page 1



## సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.నాగేంద్ర కుమార్

అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో



ఎస్.నాగేంద్రకుమార్

విజయవాడలో జూన్ 9 నుంచి 12 వరకు నిర్వహించిన సీఐటీయూ రాష్ట్ర నిర్మాణ వర్క్‌షాప్‌లో అనంతపురం జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ రాష్ట్ర కార్య దర్శిగా ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తం గా కార్మిక ఉద్యమ నిర్మాణాన్ని బలో పేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కా రానికి సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. ఎన్నికల సమ యంలో కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకో లేదన్నారు. షెడ్యూల్డ్ ఉద్యోగ రంగాల్లో దాదాపు 18 సంవత్సరాలుగా కనీస వేతనాల సవరణ జరగకపో వడం ఆందోళనకరమన్నారు. చట్టప్రకారం ఐదేళ్లకోసారి జరగాల్సిన వేతన సవరణలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభు త్వం జారీ చేసిన జీవో నెం.975, 673ల ద్వారా మున్సిపల్ సేవలను ప్రైవేటీకరించే చర్యలు చేపడుతోందని ఆరోపించారు. ప్రజా సేవలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతినడంతో పాటు ప్రజలకు అందే సేవల నాణ్యత కూడా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలో కార్మికుల భద్రత, కనీస వేతనాల అమలు, సామాజిక భద్రతా పథ కాల విస్తరణ, నిరుద్యోగ సమస్య పరిష్కారం, పరిశ్రమల స్థాపన తదితర అంశాలపై కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలి పారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం అనంతపురం జిల్లా కార్మిక ఉద్య మానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు ఎస్.నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు.

## నూతన కనకదాస కురుబ ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఏర్పాటు



నూతన కురుబ ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుదీర్ఘ కాలంగా రెండు సంఘాలుగా ఉండి ఎంతో సేవలు అందించిన కనకదాస ఉపాధ్యాయ సంఘం మరియు కురుబ ఉద్యోగుల సంఘం రెండూ కలిసి నూతన కనకదాస కురుబ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఏర్పడింది. నూతనంగా ఏర్పడిన కనకదాస కురుబ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా శ్రీ కమతం ఈశ్వరయ్య, గౌరవ అధ్యక్షులుగా దండు వెంకటరాముడు, ప్రధాన కార్యదర్శిగా బుల్లె ఆదినారాయణ ఆర్టీసీ, కోశాధికారిగా ఎస్కేయూ శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపిక కార్యక్రమానికి పరిశీలకులుగా సిరికల్చర్ ఏడి నాగార్జున, ఎంపీడీవో నాగరాజు, పి.లక్ష్మన్న, ఆకులేటి సునీల్ కుమార్, జనార్ధన టీచర్, రాచర్ల శ్రీనివాసులు, బండి నాగార్జునుడు, ముక్కర హరినాథ్, ఎండి నాగభూషణం, రాగే రామకృష్ణ హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. శ్రీ కనకదాస కళ్యాణ మండపం అనంతపురంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ఉమ్మడి ఆస్తిలో హక్కు లేదంటూ అన్నపై తమ్ముడి దాడి

- గుట్టుచప్పుడు కాకుండా ఆస్తిని అమ్మేందుకు కుట్ర

అనంతపురం కల్చరల్, జూన్ 13 ప్రభాతవార్త




మీడియాతో మాట్లాడుతున్న బాధితుడు

అనంతపురం గ్రామీణ పరిధిలోని పొడరాళ్ల గ్రామంలో ఆస్తి తగాదాలు కుటుంబ బంధాలను దెబ్బతీశాయి. ఉమ్మడి ఆస్తిలో తన వాటా డబ్బులు అడిగిన పాపానికి సొంత తమ్ముడే అన్నపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుడు సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబానికి సంబంధిం చిన ఉమ్మడి ఆస్తిని సూర్య నారాయణకు ఏమాత్రం తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా ఇతరులకు విక్రయించేందుకు అతని తండ్రి మరియు తమ్ముడు కలిసి పన్నాగం పన్నారు. తన ప్రమేయం లేకుండానే ఆస్తిని చేతులు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న సూర్యనారాయణ వారిని నేరుగా నిలదీశాడు. కుటుంబ ఉమ్మడి ఆస్తిలో తనకు కూడా చట్టబద్ధంగా సమాన హక్కు ఉంటుందని, ఆస్తికి సంబంధించి తనకు రావలసిన డబ్బులు తనకు వెంటనే ఇవ్వాలని సూర్య నారాయణ డిమాండ్ చేయడంతో వివాదం ముదిరింది. అసలు ఈ ఉమ్మడి ఆస్తిపై నీకు ఎలాంటి హక్కూ లేదని, అందులో వాటా ఇచ్చే ప్రసక్తే లేదని తమ్ముడు తెగేసి చెప్పాడు. ఇదే క్రమంలో తండ్రితో కలిసి ముందుగానే కుట్ర పన్నిన తమ్ముడు ఏమాత్రం కనికరం లేకుండా అన్న సూర్యనారాయణపై భౌతిక దాడికి దిగాడు. ఆస్తి కోసం కన్న తండ్రి, సొంత తమ్ముడు ఇలా కుమ్మక్కై తనను మోసం చేయడమే కాకుండా, తనకు దక్కాల్సిన న్యాయమైన వాటాను అడిగినందుకు తనపైనే దౌర్జన్యానికి పాల్పడటం పట్ల బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కేవలం ఆస్తి వ్యామోహంతో రక్త సంబంధాలను సైతం మర్చిపోయి సొంత అన్నపైనే ఈ విధంగా దాడికి తెగబడటం పొడరాళ్ల గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## టిడిపి సీనియర్ కార్యకర్త సయ్యద్ సైబు మృతి

- నివాళులు అర్పించిన పలువురు టిడిపి నేతలు



ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సయ్యద్ సైబు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, రాష్ట్ర పంచాయితీ రాజ్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.

ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, కె.పెద్దన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజినేయులు, సురేష్, ముంతా వెంకటేష్, జడేజా, దుబ్బబాషా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేయండి

- సీఐ, ఎస్ఐలతో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైమ్ జూన్ 13 ప్రభాతవార్త



ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్‌ను కలిసిన టూ టౌన్ సీఐ

అనంతపురం నగరంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలని 2వ పట్టణ సీఐ పుల్లయ్య, 4వ పట్టణ ఎస్ఐ గోపిలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తాజాగా వారు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. రెండు స్టేషన్ల పరిధిలో ఉన్న సమస్యల గురించి చర్చించారు. నగరంలో శాంతి యుత వాతావరణం ఉండాలన్నారు. ఎక్కడ ఎవరు తప్పు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి 30 ఐఆర్ ప్రకటించాలి

- ఆపస్ నేతలు




మాట్లాడుతున్న ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అభ్యాస వర్గ కార్యక్రమం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ, ఎబిఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి ఎం.రాజశేఖర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా రంగంలో చేపట్టాల్సిన సంస్కరణలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, ఉద్యోగులు-ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే 2022 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సెలవులకు సంబంధించిన నిధులను విడుదల చేయాలని, మిగిలిన అన్ని ఆర్థిక బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించి పిఎఫ్ అకౌంట్‌లో ఉన్న కోట్లాది రూపాయలను వారికి చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశక్తి కార్యక్రమాన్ని పాఠశాల పనివేళల్లోనే నిర్వహించాలని, 100 డేస్ యాక్షన్ ప్లాన్‌ను కుదించి సెలవు రోజుల్లో అమలు చేయకుండా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా హెడ్‌మాస్టర్లకు అవసరమైన మార్పులు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలని సమావేశం కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర గౌరవ సలహాదారు వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు కారుమంచి జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నాయుడు, రామన్న, హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శులు రమేష్ దాసరి వరదరాజులు, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, హనుమంత రాయుడు, పోతులయ్య, మల్లోబన్న, రామాంజి నమ్మ, అనంతపురం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కిరప్ప, శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు గంగాధర్ గోపాలప్ప, రమేష్, శంకరయ్య, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, బాబు, అనిల్, మురళి, సతీష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు పొడిచింది మీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి

- సాకే శైలజానాథ్‌పై నిప్పులు చెరిగిన తెలుగు తమ్ముళ్లు



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త

రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచింది కూటమి ప్రభుత్వం కాదు. మీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి నియోజకవర్గ ఆరు మండలాల కన్వీనర్లు, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజా నాథ్‌పై నిప్పులు చెరిగారు. శనివారం మండల కేంద్రంలోని పత్రికా కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. వెన్నుపోటు దినమంటూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా శింగనమల మండల కేంద్రంలో మాజీ మంత్రి శైలజానాథ్ వెన్నుపోటు దినం అంటూ కార్యక్రమం నిర్వహించారని ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీని విమర్శించడం సిగ్గు చేటని, టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు నీవు కాంగ్రెస్ పార్టీలో ఉన్నావు. అప్పుడు ఏ అభివృద్ధి జరగలేదు, ప్రతి పక్ష నాయకుడిగాఉంటూ ఏరోజైనా గత వైసిపి ప్రభుత్వంపై ఏరోజైనా విమర్శలు చేశావా.. కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచింది నువ్వు అన్నారు. గ్రామాల్లోకి వెళ్తే, ఎక్కడకి వెళ్లినా సిసి రోడ్లు, అభివృద్ధి కనిపిస్తుందన్నారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎంత చేశామో.. నిరూపిస్తాం, బహిరంగ చర్చకు మీరు వస్తారా, తేది మీరు చెబుతారా.. మేము చెప్పాలా అంటూ సవాల్ విసిరారు. లేని పోని ఆరోపణలు చేస్తే మీ కార్యకర్తలు అంగీకరిస్తారేమో కానీ తెలుగుదేశం పార్టీ అంగీకరించదన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనర్లు, గోరంట్ల మారుతినాయుడు, లక్ష్మినారాయణ, తలారి కుళ్లాయప్ప, పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, సింగిల్ విండో ఛైర్మన్ కేశన్న, మహేష్‌నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ యాదవ్, ఆదినారాయణ, శింగనమల ఆయకట్టు ఛైర్మన్ సత్యనారాయణ, సి.వెంకటేష్, కోయగూర పెద్దన్న, వీరాంజినేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటికి ఎంపికైన పత్తి సింధూజా రెడ్డి

శింగనమల, జూన్ 13 ప్రభాతవార్త



పత్తి సింధూజా రెడ్డి



శరణ్య రెడ్డి

ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 600లకుగాను 580 మార్కులు సాధిం చిన మండల కేంద్రానికి చెందిన పత్తి సింధూజా రెడ్డి, ఇడుపుల పాయలోని ఐఐఐటి, శరణ్య రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్, వెస్ట్ నర్సాపురం, ఇడుపుల పాయ, నిహారిక జిల్లా పరిషత్ హైస్కూల్ శింగనమల, ఇడుపులపాయ, వై.సుస్మిత జిల్లా పరిషత్ హై స్కూల్, శింగనమల, కె.గులునార్ అంజుమ్, శ్రీకాకుళం ఐఐఐటికి ఎంపిక య్యారు. మొత్తం మండల పరిధిలోని ఐదుగురు విద్యార్థులు ఐఐఐటికి ఎంపిక కావడంతో వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణ, కృషి, పట్టుదలే విజయానికి పునాది

- విద్యతోనే తల్లిదండ్రుల ఆశయాలకు సాకారం
- ప్రతిభావంతులైన విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలు ప్రదానం.



విద్యార్థులకు మెమొరాండాలు, శాలువాలతో సన్మానించిన దృశ్యం

అనంతపురం రూరల్,జూన్ 13ప్రభాతవార్త



దంపెట్ల దీప్తిని సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులు జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, కఠోర శ్రమ, పట్టుదల అనే మూడు విలువలను అలవరచుకోవాలని, విద్య ద్వారానే తల్లిదండ్రుల కలలను సాకారం చేయగలమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏపీ మాల సంక్షేమ ఐక్యవేదిక, మాల మహానాడు, ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి అనంత జిల్లాలోని పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 25 మంది విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పిల్లలకు కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా, వారి పక్కనే ఉండి ప్రోత్సహించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని దాని సాధనకు అంకితభావంతో కృషి చేస్తే అసాధ్యం అనేది ఏదీ ఉండదన్నారు. పట్టుదలతో చదివితే కోచింగ్ లేకుండానే ఉన్నత ఉద్యోగాలు, ఉన్నత విద్యా అవకాశాలు పొందవచ్చని వివరించారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని నిరంతర శ్రమతో ముందుకు సాగాలని సూచించారు. సాధించేందుకు చేసిన కృషిని వివరించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వా సాన్ని నింపారు. లక్ష్య సాధనలో ఏకాగ్రత, అంకితభావం ఎంత ముఖ్యమో తన అనుభవాల ద్వారా తెలియజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల నేడు విద్యార్థులకు అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగావినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. అవార్డులు అందుకున్న విద్యార్థు లు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకు అంకితమ య్యే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యకు పేదరికం అడ్డువస్తే ఆదుకోవడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ప్రకటించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విశిష్ట ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రు ల సమక్షంలో ఘనంగా సన్మానించి అనంతరం తనీష్ 592,రిషిక్ సాయి 589,వంశీకృష్ణ 584,సహన శ్రీ 583,బిందు 581,హంస 576 శరత్, 568, దంపెట్ల దీప్తి 543 వీరితో పాటు మిగతా వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్,,జిల్లా అధ్యక్షులు సుగామంచి సురేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అహోబిలేసు, పోలీస్ చెన్నప్ప,జవాజీ రామన్న, దాసరి ఆదినారాయణ, ఏపీ మాల మహానాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు, ఏపీ మాల మహానాడు సత్య సాయి జిల్లా అధ్యక్షులు యం యన్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి చియేడు రాము,ఇండ్ల రమేష్ బాబు, ఉరుములు సుమలత, సాకే శ్రీదేవి,అసది హరి కుమార్,వల్లూరి బాబు, అనిల్ కుమార్,గ్రానైట్ రామాంజనేయులు, గొల్లపల్లినాగేంద్ర,తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. మరియు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు నాయకులు అందరూ పాల్గొన్నారు.

## మహిళలు, బాలికల భద్రతే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ బాబు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ సతీష్ బాబు మాట్లాడుతూ....మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంతో పాటు నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణగా "ఆపరేషన్ దండయాన్" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి కేసులోనూ 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసిందని తెలిపారు.మహిళలపై అత్యాచారాలు, పోక్సో మరియు వేధింపుల కేసుల్లో ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం పాటిస్తోందని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కేసుల విచారణను వేగవంతం చేసి తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేయడం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, జియో ట్యాగింగ్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. బాధితులకు న్యాయ సహాయం అందించడంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రత్యేక కౌన్సెలింగ్ సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల భద్రత ప్రతి కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలకు విద్యా ,వైద్యం,ఆర్థికాభివృద్ధికి, మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వంలో ఒక మహిళకే హోం శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోనూ ప్రభుత్వ పదవుల్లో నే కాకుండా మహిళలకు సముచిత గౌరవం కల్పించాలని ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు సంక్షేమ పథకాలను మహిళల పేరుతోనే అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆస్తిలో మహిళలకు వాటా కల్పించింది కూడా టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కూడా మహిళా బిల్లుకు కూటమి ప్రభుత్వం తగిన మద్దతు ఇస్తోందని తెలిపారు. ఇంట్లో మహిళ బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని అలాగే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే ఆ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నల్లమాడ సీఐ శ్రీనివాస్, ఓడి చెరువు ఎస్ఐ మల్లిఖార్జున రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, అల్లపల్లి సొసైటీ డైరెక్టర్ శివారెడ్డితో పాటు భారీ సంఖ్యలో మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్ బాబ

## సబ్సిడీ వేరుశనగ పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు

**మొదటిపేజీ తరువాయి...** రైతు భరోసా కేంద్రం వద్ద ఆమె విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఆన్ లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఆమె విత్తన నాణ్యతను పరిశీలించి, విత్తన వేరుశనగను, కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. నియోజకవర్గానికి సుమారు 13వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగను కేటాయించగా ప్రస్తుతం 5వేల క్వింటాళ్ల వరకు స్టాక్ వచ్చిందన్నారు. రైతులు ఇంకా ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని రైతుల అవసరం మేరకు ఎంత విత్తనమైనా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక బస్తా విత్తనం మార్కెట్లో రూ.3036 ఉందని ఇందులో సబ్సిడీ రూ.1224 పోను రైతులు రూ.1836చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇలా ఒక్కో రైతుకు మూడు బస్తాల విత్తనం ఇస్తున్నామని రైతులకు దాదాపుగా ప్రభుత్వం రూ.3672 సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులెవరూ వేరుశనగ, కందితో ఆగిపోవద్దని నవ ధాన్యాలను కూడా సాగు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

**రామగిరి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం :** రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను, అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్లపట్టాలు, విద్యుత్ సమస్యల గురించి అర్జీలు ఇచ్చారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత అధికారులకు సూచించారు. మరోవైపు రామగిరి గ్రామానికి చెందిన ముత్యాలప్ప అనారోగ్యానికి గురవగా ఆయన్ని పరామర్శించారు. ముత్యాలప్ప ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. రూ.10వేలు ఆర్థిక సహాయం కూడా చేశారు.



ప్రజా దర్బార్ కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## ఆయుర్వేద వైద్యం అందుబాటులోకి వచ్చేనా..?!

**మొదటిపేజీ తరువాయి..** రెగ్యూలర్ వైద్యాధికారిని నియమించకపోవడం, కనీసం ఇతరులకు ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించకపోవడం విశేషంగా చెప్పాలి. ఇక్కడి ఆయుర్వేద ఆసుపత్రికి సీనియర్ వైద్యాధికారితో పాటు ఏఎన్ఎం, నర్సింగ్ ఆర్డర్లి, పీటీఎస్ స్వీపర్ (స్కావెంజర్) పోస్టులు భర్తీకు నోచుకోకపోగా 2022 మార్చిలో ఎంఎన్ఓను సంతెబిదనూరుకు, 2023 జూన్ నెలాఖరులో కాంపొండర్‌ను గుమ్మగుట్టకు బదిలీ చేశారు. ఈ క్రమంలోనే వైద్యాధికారి మరణించడంతో వైద్యశాల శాశ్వితంగా మూతబడిపోయింది. పట్టణంలో పూర్వం ఆయుర్వేద వైద్యశాల నిర్వహించిన గ్రామ పంచాయతీ భవనాలు శిథిలంకాగా వాటి స్థానంలో ఇటీవల నూతనంగా వైద్యశాల భవనాలను నిర్మించారు. ప్రభుత్వం ఇక్కడికి రెగ్యూలర్ ఆయుర్వేద వైద్యాధికారిని, సిబ్బందిని నిరి మించి ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది.







# దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ తనిఖీలు

## గుంతకల్ డివిజన్ లో విస్తృత తనిఖీ..



గుంతకల్ డివిజన్లోని పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్

**గుంతకల్ రైల్వే జూన్ 13 ప్రభాత వార్త**

గుంతకల్ రైల్వే డివిజనల్ లో దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ గుంకల్ డివిజన్ పరిధిలోని తిరుపతి నుండి గుంతకల్ డివిజన్ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు, ముఖ్యంగా తిరుపతి రైల్వే స్టేషన్ మరియు తిరుపతి,గుంతకల్ సెక్షన్లో విస్తృత తనిఖీ నిర్వహించారు. కొత్తగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన తరువాత సెక్షన్లో ఆయన చేపట్టిన తొలి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాలు మరియు కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. తిరుపతి రైల్వే స్టేషన్లో స్టేషన్ పునర్వికాస (రీడెవలప్‌మెంట్) ప్రాజెక్టు పురోగతిని పరిశీలించిన జీఎం, సర్క్యులేటింగ్ ఏరియా, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్లాట్‌ఫారాలు, కాన్‌కోర్స్ తదితర ప్రయాణికుల సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పనులను తనిఖీ చేశారు. నిర్మాణ అధికారులతో మాట్లాడి, నాణ్యతను కాపాడుతూ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. గుంతకల్ డివిజన్ అధికారులు కొనసాగుతున్న ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆపరేషనల్ విజయాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. తనిఖీలో భాగంగా సందీప్ మాథూర్ రాయచోటి,రాజంపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించి, సర్క్యులేటింగ్ ఏరియా, వెయిటింగ్ హాల్, పార్కింగ్ ప్రాంతం మరియు ఇతర ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి పనులను సమీక్షించారు. కడప రైల్వే స్టేషన్లో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి, సర్క్యులేటింగ్ ఏరియా, ప్లాట్‌ఫారాలు మరియు ఇతర ప్రయాణికుల సౌకర్యాలను వివరంగా పరిశీలించారు. పనుల నాణ్యతను అంచనా వేసి, అన్ని ప్రాజెక్టులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జనరల్ మేనేజర్ తాడిపత్రి, గుత్తి మధ్య విండో ట్రైలింగ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, ట్రాక్ పరిస్థితులు, భద్రతా అంశాలు మరియు కొనసాగుతున్న పనులను సమీక్షించారు. గుత్తి లో యార్డ్ రీమోడలింగ్ పనులను పరిశీలించి, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుంతకల్లు లో రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత వస్తువులతో తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. రైల్వే డ్రైవర్ల క్రూ లాబీని తనిఖీ చేసి, క్రూ నిర్వహణ వ్యవస్థలు, సంక్షేమ సదుపాయాలు, భద్రతా విధానాలు, అత్యవసర ప్రక్రియలను పరిశీలించారు. గుంతకల్లు లో నార్త్ కాలనీ లో నూతన అధికారుల భవనాలను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మరియు ఎడిఆర్ఎం శివప్రసాద్ మరియు ఈ తనిఖీలో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ బి.ఎస్.కె. రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ టెలికాం ఇంజినీర్ ఓ.బి. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అంకుష్ గుప్తా వై. బాలాజీ కిరణ్ (ముఖ్య ప్రజా సంబంధాల అధికారి) డివిజన్ స్థానిక ఉన్నతాధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుతప్పి..కట్టుకున్నోడిని కడతేర్చి..!

- భర్తంటే భారమై..బతుకంటే భయమై..! - తండ్రి పైకి..తల్లి జైలుకి..!

- నలుగురు పిల్లల పరిస్థితి అగమ్యగోచరం





భార్య చేతిలో హతుడైన పల్లా శివప్రసాద్(38)

భర్తను హతమార్చిన పల్లా హేమావతి →

**యాడికి(తాడిపత్రి), జూన్ 13, ప్రభాతవార్త**

ఒకరిది మద్యం మైకం..మరొకరిది స్వార్థం..వెరసి ఆ తల్లిదండ్రులు తమ నలుగురు పిల్లలను అయోమయంలోకి నెట్టేశారు. ఒకరు గాడి తప్పి..మరొకరు దారి తప్పి తమ బాధ్యతలను మరవడంతో ఆ కుటుంబం ఛిన్నా భిన్నమవడమే గాకుండా ఆ నలుగురు చిన్నారుల భవిత ప్రశ్నార్థకంగా మారిన సంఘటన యాడికి మండలం పెద్దపేటలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు..యాడికి మండలం పెద్దపేట గ్రామానికి చెందిన పల్లా కంబగిరి కుమారుడు పల్లా శివప్రసాద్‌కు యాడికికి చెందిన హేమావతితో సుమారు 14 ఏళ్ల కిందట వివాహమైంది. ఇద్దరు పిల్లలు కలిగేంత వరకు భార్యపై ఉన్న ప్రేమకు చిహ్నంగా కుడిచేతిపై హేమావతి అని, పిల్లలంటే ప్రాణమనేదానికి గుర్తుగా ఎడమ చేతిపై అనిత, నందిని అని పచ్చబొట్టు కూడా వేయించుకునేంత ప్రేమ శివప్రసాద్‌ది. మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకునే అతను క్రమంగా మద్యానికి బానిసయ్యాడు, బాధ్యతలు మరిచాడు. తన సంపాదనతో పాటు, తన భార్య కూలీ పనికి వెళ్లి తెచ్చిన సొమ్మును కూడా తాగుడుకు తగలేసేవాడు. ఆ తర్వాత మరో ఇద్దరు పిల్లలు జన్మించారు. మొత్తం నలుగురు పిల్లలతో పాటు ఆరుగురితో కూడిన సంసారాన్ని నెట్టుకురావడం హేమావతికి భారంగా మారింది. భర్తతో వేగలేక పిల్లలతో పాటు పుట్టింటికి వెళ్లి యాడికిలో తోపుడు బండి నిర్వహించుకుంటూ పిల్లలను పోషించుకుంటూ ఉండేది. హేమావతికి మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో శివప్రసాద్ మద్యం మత్తులో తరచూ గొడవకు దిగేవాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న తన కూతురు వద్దకు హేమావతి వచ్చిందని తెలుసుకొన్న శివప్రసాద్ అక్కడకు వచ్చి అక్రమ సంబంధం అంటగడుతూ గొడవకు దిగాడు. ఆ సాయంత్రం పెద్దకూతురుతో పాటు పెద్దపేటలోని భర్త వద్దకు హేమావతి వచ్చింది. ఇరువురి మధ్య ఘర్షణ తలెత్తడంతో శివప్రసాద్ దాడికి దిగాడు. తన్నులు భరించలేక రోకలి బండతో హేమావతి తిరగబడింది. అంతటితో ఆగక కూతురు మెడలోని 'టై' తీసుకొని భర్త మెడకు బిగించి ప్రాణం తీసింది. ఎవరికీ తెలియకుండా తలుపులేసి యాడికికి వెళ్లిపోయింది. శనివారం ఉదయం అప్పు వసూలు కోసం వచ్చిన ఓ మాస్టర్ వీవర్ గడియ పెట్టని తలుపు తోయగా అనుమానాస్పద స్థితిలో పడిన శివప్రసాద్ కనిపించాడు. అతను భార్య హేమావతికి ఫోన్ చేసి శివప్రసాద్ కదల్లేని స్థితిలో ఉన్నాడని తెలపడం, ఆమె మరో మహిళకు ఫోన్ చేసి తన భర్త పరిస్థితి చూడమని తెలపడంతో శివప్రసాద్ మరణవార్త పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న సీఐ శ్రీనివాసులు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకునే సరికి హేమావతి కూడా అక్కడికి వచ్చి అమాయకత్వాన్ని ప్రదర్శించింది. ప్రాథమిక విచారణలో అనుమానం రేకెత్తడంతో పోలీసులు హేమావతిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో పోలీసుల అనుమానం నిజమని తేలడంతో మృతుని సోదరుని కొడుకు నాగరాజు ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి నీతులు చెప్పడం మానుకో

- కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు వెన్నుపోటు పొడిచింది నీవు కదా - వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే ప్రజలు హర్షిస్తారు లేకపోతే తోక కోసి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారు - మండల తెదేపా నాయకులు





పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**రొద్దం, జూన్ 13 ప్రభాతవార్త**

పెనుగొండలో వైఎస్ఆర్సిపి రెండు రోజుల క్రితం కార్యక్రమం సందర్భంగా మాజీ మంత్రి ఉషశ్రీ చరన్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఎన్ డి ఏ కుడి ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలనురొద్దం టిడిపి నాయకులు శనివారం తీవ్రంగా ఖండిస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి ఉషశ్రీ చరణ్ మీరు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్రానికి మంత్రి స్థాయిలో పనిచేసే మాట్లాడే విధానం తెలియకుండా వ్యక్తిగత విమర్శలు అబద్ధపు ఆరోపణలు చేస్తే కళ్యాణదుర్గం ప్రజలు ఎలాగైతే బుద్ధి చెప్పారు పెనుగొండ ప్రజలు బుద్ధి చెప్పడమే కాకుండా రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసిన మీ నాయకునికి నీకు బుద్ధి రాలేదని మా పెనుకొండ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందే విధానం తెలుసుకో లేకపోతే వచ్చే రోజుల్లో తిరిగి మూట ముళ్ళు సర్దుకునే పరిస్థితి ఏర్పడుతుందని నీ ద్వేషం వ్యక్తిగత విమర్శలు అబద్ధపు ఆరోపణలు పక్కనపెట్టి నియోజకవర్గం లో ఎక్కడెక్కడ అభివృద్ధి జరిగిందో మీ నాయకులను అడిగి తెలుసుకోవాలని తెలుగుదేశం కార్యకర్తలకు ఎప్పుడు ఎక్కడ ఆపద ఉందంటే అక్కడ నిమిషాల్లో ప్రత్యక్షమై వారిని ఆదుకునే మహోన్నత వ్యక్తి మా అన్నపూర్ణేశ్వరి సవితమ్మ నీకు సహాయం చేయాలన్న ఆలోచన రాకపోగా అభివృద్ధి అంటే ఏమిటో తెలియని వ్యక్తి నీవు మీ నాయకులను కార్యకర్తలను అడిగి పెనుగొండ ప్రాంతంలో మా సవితమ్మ ఎలాంటి కార్యక్రమాలు చేపడుతూ ఉందో తెలుసుకుంటే ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు చదువుకునే విద్యార్థులకు చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు అన్న క్యాంటీన్ ద్వారా ఆకలి అన్నవారికి కడుపునిండా భోజనం ప్రతినెల వైద్యం కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంఇలా చెప్పుకుంటూ పోతే నువ్వు చూడని వినని మంచి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని ఇంకోసారి అవాకులు చవాకులు మా సవితమ్మ మీద నోరు పారేసుకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు చిన్నప్పయ్య చంద్రమౌళి వెంకటరామిరెడ్డి మారెప్ప రామచంద్ర శ్రీనాథ్ చౌదరి అరుణ్ రెడ్డి పవన్ కుమార్ క్రిష్టప్ప మంజు మహబూబ్ బాషా సిద్ధన్న రామకృష్ణ అక్బర్ చంద్ర రుద్రప్రసాద్ రాజు మండల పరిధిలోని పంచాయతీ కన్వీనర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బూత్ కన్వీనర్లు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు యానిమేటర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 285బూత్ లలో బీఎల్ఏలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనాలి



బిఎల్ఏలకు దిశా నిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం క్రైమ్ జూన్ 13 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 285బూత్ లలో బీఎల్ఏలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ఆయన మరోసారి పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్, యూనిట్, డివిజన్ ఇన్ ఛార్జిలు, నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పై మరోసారి కూలంకశంగా అవగాహన కల్పించారు. ఇందులో బీఎల్ఏ దగ్గర నుంచి క్లస్టర్, డివిజన్ ఇన్ ఛార్జిల వరకు ఎవరేం చేయాలన్నది అధిష్టానం సూచన మేరకు ఆదేశాలిచ్చారు. ఎస్ఐఆర్ పై ఇంకా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈనెల 15వ తేది నుంచి బీఎల్ఓలు ఇంటింటా సర్వే చేస్తున్నారన్నారు.

# ప్రజా దర్బార్ లో వినతుల వెల్లువ



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం క్రైమ్ జూన్ 13 ప్రభాతవార్త**

స్థానిక అర్బన్ టీడీపీ ఆఫీస్‌లో ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు వింటూ వారితో వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 46సార్లు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 1088అర్జీలు వస్తే అందులో 1027సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. ఇదిమాకు ప్రజలపట్ల ఉన్నచిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

# గుంతకల్ అభివృద్ధికి సహకరించండి..

**గుంతకల్ ఎమ్మెల్యే జయరాం**

**దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్‌కు విన్నపం..**



దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ ను కలిసిన గుంతకల్ ఎమ్మెల్యే జయరాం.

**గుంతకల్ రైల్వే జూన్ 13 ప్రభాత వార్త**

గుంతకల్ రైల్వే డివిజనల్ లో దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ ను స్థానిక గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మర్యాదర్వకంగా కలిసి గుంతకల్లు పట్టణం కసాపురం బ్రిడ్జ్ పనులు త్వరతగతిన పూర్తి చేసి అలాగే హనుమాన్ సర్కిల్ ఫ్లైఓవర్ హైట్ పెంచి గుంతకల్లు పట్టణ ప్రజలు పడుతున్న ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని కోరారు మరియు గుమ్మనూరురైల్వే స్టేషన్ నందు ట్రైన్ ఆగేలా చూడాలని కోరారు, సానుకూలంగా స్పందించిన జి.యం కచ్చితంగా ఈ సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో సీటు సాధించిన ఎస్.ఎ.అనీష్ ఫాతిమా

- భారత దేశం నుండి సీటు సాధించిన ఒకేఒక్క విద్యార్థినిగా ఘనత - నాలుగేళ్లు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్, న్యూరో సైన్సు చదవనున్న విద్యార్థిని





విద్యార్థిని ఎస్.ఎ.అనీష్ ఫాతిమా , యునివర్సిటీ డీన్‌తో నియామక పత్రం అందుకొంటున్న ఎస్.ఎ.అనీష్ ఫాతిమా

**ఉరవకొండ, జూన్ 13 ప్రభాతవార్త**

లండన్‌లోని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎస్.ఎ.అనీష్ ఫాతిమా సీటు సాధించింది. భారత దేశం నుంచి ఈ యూనివర్సిటీలో సీటు సాధించిన ఒకే ఒక్క విద్యార్థినిగా ఘనత సొంతం చేసుకొని అడ్వాన్స్‌డ్ ట్యుటోరియల్స్ అండ్ అవార్డెడ్ 3 సంవత్సరాల రీసెర్చ్ సాఫ్ట్‌వేర్ లైసెన్సును పొందింది. విద్యార్థిని తల్లి డాక్టర్ షాన్‌వాజ్ బేగమ్ ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకురాలిగా పనిచేస్తుండగా తండ్రి ఎ.జాకీర్ హుసేన్ సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ గత ఏడాది 2025 జూలైలో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు భారతదేశం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికై పరీక్ష రాయగా ఎస్.ఎ.అనీష్ ఫాతిమా ఉత్తీర్ణత సాధించి ప్రపంచ వ్యాప్తంగా సీటు సాధించిన 12 మంది విద్యార్థుల్లో ఒకరిగా నిలిచి అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ఎస్.ఎ.అనీష్ ఫాతిమా 1వ తరగతి నుంచి 10వ వరకు గుంతకల్లులోని కేంద్రీయ విద్యాలయంలో చదువుకోగా మదనపల్లిలోగల రిషి వ్యాలీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రవేశ పరీక్ష రాసి సీటు దక్కించుకుంది. ఆమె ఈ ఏడాది సెప్టెంబర్‌లో లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకు వెళ్లి అక్కడ నాలుగు సంవత్సరాలపాటు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్సు, న్యూరో సైన్సు కంపుటేషనల్ కోర్సు చదవనుంది. తమ కుమార్తె ప్రఖ్యాత యూనివర్సిటీలో సీటు సాధించడంపట్ల తల్లిదండ్రులు డాక్టర్ షాన్‌వాజ్ బేగమ్, ఎ.జాకీర్ హుస్సేన్, అవ్వ తాతల రషీద కౌతమ్, హాజీ షేక్ అబ్దుల్ ఖాథర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేతన్నలకు పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి







కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి , చేనేతలకు పనిముట్లు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి

**తాడిపత్రిఅర్బన్, జూన్ 13 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో శనివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చేనేతలకు పనిముట్లు పంపిణీ చేశారు. శ్రీచింతల వెంకటరమణస్వామి క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా 180 మంది చేనేతలకు దాదాపు 49 లక్షల రూపాయల వ్యయంతో ఈ పనిముట్లను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా గన్నెవారిపల్లికాలనీ, యర్రగుంటపల్లి, చిన్నపొలమడ, పెద్దపొలమడ, అక్కన్నపల్లి గ్రామాల్లోని చేనేత లబ్ధిదారులకు పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత కళాకారులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త టెక్నాలజీ అలవర్చుకొని ముందుకు సాగుతూ మంచి జీవితం గడపాలన్నారు. నూతన వరవడితో మగ్గం చీరలు నేసి క్లస్టర్‌కు మంచి చేకూర్చాలన్నారు. ఈ పరికరాలు వారికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ పరికరాలు చేనేతకారులకు శ్రమను తగ్గించి ఎక్కువ రోజులు పనిచేసే విధంగా ఉపయోగంగా వుంటాయన్నారు. వాటిని చేనేతలు బాగా ఉపయోగించుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, చేనేతలు పాల్గొన్నారు.

# నాడప్రభు కెంపెగౌడ ఆశయ స్ఫూర్తితో నడుద్దాం

- ఓబీసీలో చేర్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి డాక్టర్ నిర్మలానంద స్వామీజీ - పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ





ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం , మాట్లాడుతున్న స్వామీజీ దృశ్యం

**అమరాపురం జూన్ 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మారుమూల వి.అగ్రహారం గ్రామంలో కెంపెగౌడ విగ్రహాఆవిష్కరణ, కుంచిటీగ వక్కలిగ గడినాడు సమావేశం, గురువందన కార్యక్రమాన్ని శనివారం భారీ స్థాయిలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆదిచుంచనగిరి పీఠాధిపతి డాక్టర్ నిర్మలానంద స్వామీజీ విచ్చేయగా మహిళలు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వెండిరథంపై ఊరేగింపుగావెళ్లి విగ్రహావిష్కరణ నిర్వహించి అనంతరం ఇంజనీయర్ నరసింహ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో స్వామీజీ,అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రినరసేగౌడ్, ఒక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు,వక్కలిగ సంఘం గౌరవాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు, వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప,జె .రాజు,మాజీ ఛైర్మన్ నళినిరంగేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా నిర్మలానంద స్వామీజీ మాట్లాడుతూ చరిత్ర సృష్టించిన కెంపెగౌడ స్ఫూర్తితో వక్కలిగ సమాజం నడవాలని, భగవంతుని సృష్టిలో అన్నివర్గాలుసమానమేననివృత్తిరీత్యామానవులు సమాజాన్ని నిర్మించుకున్నారని,అన్నివర్గాలకు ఆదర్శంగా వక్కలిగ సమాజం నిలిచిందన్నారు. బెంగళూరు నిర్మించిన నాడప్రభు ఆశయాలకు అనుగుణంగా పిల్లలను బాగా చదివించాలన్నారు. ఓబీసీ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తిరుపతిలో 20 ఎకరాల్లో మా సంస్థానం ఆధ్వర్యంలో విద్యాసంస్థలను నెలకొల్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక శాతం జనాభా కలిగిన ఒక్కలిగా సమాజాభివృద్ధికి కృషి చేస్తానని కెంపెగౌడ విగ్రహాన్ని మడకశిరలో ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థలఎన్నికల్లో వక్కలిగలకు అత్యధికంగాసీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఓబీసీ జాబితాలో చేర్పించడానికి కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ కెంపెగౌడ కృషి ద్వారా బెంగళూరు ఏర్పడిందని మడకశిర నియోజకవర్గానికి చెందిన దాదాపు 50 వేల మంది దాకా బెంగుళూరులో ఉపాధి పొందుతున్నారన్నారు. ఒక్కలిగా సంఘం ప్రముఖులు అనంతరాజు, హాలు కూరు కాంత రాజులు మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న వక్కలిగలను ఓబీసీ జాబితాలో చేర్పించడానికి కృషి చేయాలని స్వామీజీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి కే ఎన్ పల్లి సురేష్, స్థానిక నాయకులు నవీన్, ధనుంజయ, నాగోనపల్లి మంజునాథ్, సప్లయర్ రఘు,ఎంపిటిసి నాగభూషణ్, టైల్స్ నాగభూషణ్, జయకుమార్ రామచంద్రప్ప, ఉమేష్, టీచర్ యంజారప్ప,కార్యకారి సమితి అధ్యక్షులు జి.వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు పి.ఉమేష్, కోశాధికారి హెచ్ బీర లింగప్ప, కార్యదర్శి ఎస్ జె నటరాజ్, సహకారి దర్శి డి. జగదీష్ మరియు సభ్యులు, సలహా సమితి సభ్యులు, మీ అగ్రహారం కుంచిటీగ, వక్కలిగ సమాజం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# చింతలరాయునికి విశేష పూజలు

- శ్రీవారి దివ్య ప్రసాదం ట్రస్టు ద్వారా భక్తులకు ప్రసాదం పంపిణీ





దర్శనానికి వెళుతున్న భక్తులు , భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూన్ 13 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో చింతలరాయునికి, శ్రీఆనందవల్లి అమ్మవారికి శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారు, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు శ్రీవారి దివ్య ప్రసాదం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ట్రస్ట్ ద్వారా ప్రసాదాల పంపిణీ కార్యక్రమం శనివారానికి ఏడాది పూర్తి కావడంతో ఘనంగా ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో గత ఏడాది నుండి శ్రీవారి దివ్య ప్రసాదం ట్రస్టు ద్వారా భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. గతంలో ఆలయానికి దాదాపు 700 మంది వరకు వచ్చే భక్తులు ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టిన తరువాత భక్తులు ఆలయానికి వచ్చే సంఖ్య 2 వేలకు చేరువైంది. భక్తుల సహకారంతో ప్రతి శనివారం ఆలయంలో ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు తమకు తోచినంత విరాళాన్ని ప్రసాదం పంపిణీకి అందచేస్తుండగా వారికి కమిటీ సభ్యులు రశీదులు అందచేస్తూ స్వామివారిపై భక్తితో ప్రసాదాన్ని శుభ్రతగా రుచిగా తయారు చేయించి భక్తులకు పంపిణీ చేస్తున్నారు. ప్రతిశనివారం ప్రసాదం తయారీకి దాదాపు 15 నుండి 20 వేల రూపాయల వరకు వ్యయం చేస్తున్నారు. గత ఏడాది నుంచి ట్రస్టు ద్వారా ప్రసాదాలు పంపిణీ చేయడం వల్ల గుడికి ఆదాయంతో పాటు భక్తుల సంఖ్య పెరిగి ఆలయ పరిసర ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. ప్రసాదాల పంపిణీ కార్యక్రమం ఇలాగే కొనసాగితే బాగుంటుందని భక్తులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రసాదాలకు విరాళాలు అందజేసిన భక్తులకు ట్రస్ట్ సభ్యులు బివి శేషఫణి శాలువా కప్పి సన్మానించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, జనార్ధన ఆచారి, భూమా హరి, నారాయణ, నాగరాజు, గణేష్, బాబు బుక్‌స్టాల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



విరాళం దాతను సన్మానిస్తున్న దృశ్యం

# బాలాలయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**డి. హిరెహాళ్ జూన్ 13 ప్రభాతవార్త**



బాలాలయ ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకు న్నారు. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో భక్తులు బాలాలయం ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో బాలాలయం ఆంజనేయస్వామి విగ్రహం ను వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారికి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.